# అంతరంగమందు నివసించుచున్న విత్తనము యొక్క శక్తి

## The Power of the Indwelling Seed

**పాఠ్యోద్దేశము** : విత్తనము మంచినేలలో నాటబడినప్పుడు దేవుని వాక్యములో పేర్కొన్న విధముగా క్రైస్తవుడు రూపొందునని చూపించుట.

**లేఖనము** : మత్తయి 13:31-33

## ఉపమానములు చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

రెండవభాగము, మొదటి పాఠము చూడుము

## ఉపోద్ఘాతము

దేవుని కుమారుడు రాజుగానున్న దేవునిరాజ్యము మానవాళినొద్దకు వచ్చెను. యేసు దేవుని యొక్క ఆత్మచే దయ్యములను వెళ్లగొట్టెనని మనము నమ్మినట్లయిన దీనిని మనము నమ్మగలము (మత్తయి 12:28). మన జీవితములలో పాలించుచున్న పరలోకసంబంధమైన శక్తులను అనుభవిస్తూ ఆనందించుచుండినట్లయినను మనము దీనిని నమ్మగలము.

రాజ్యమును అనుభవించుటకు దేవుని వాక్యమును వినవలెనని మరియు అర్థము చేసుకొనవలెనని రెండవ భాగము యొక్క మొదటి రెండు పాఠముల నుండి మనము నేర్చుకొంటిమి. రెండవదిగా, దేవుని కొరకు ఫలమును ఫలించుటకు బాధ్యతగల విశ్వాస పూర్వకమైన హృదయము క్రైస్తవులు కలిగియుండవలెను. రాజ్యము యొక్క ఆశీర్వాదములకు ఎంత విలువనియ్యవలెనో కూడా మనము అర్థము చేసుకొంటిమి మరియు ఉన్నతమైన జీవితము కొర్కైన వాటియొక్క శక్తిని అర్థము చేసుకొనవలెను. ఈ పాఠమునందు మనము బైబిలునందు వ్రాయబడిన దేవునియొక్క ఆజ్ఞలను మన మనస్సు, హృదయముల మీదకు తీసుకొని వచ్చు ప్రక్రియను చర్చింతుము.

## పాఠము

బాధ్యతగల ప్రతి క్రైస్తవుడు జవాబు చెప్పుటకు ఇష్టపడు ఒక ప్రశ్నకలదు. ఆ ప్రశ్నయేమిటనగా, "ఎంతవరకు నేను ఆత్మీయముగా జీవించుచున్నాను?" అపొస్తలు డైన యోహాను మనకు ఈ పరీక్షపెట్టెను. క్రైస్తవులు యేసు యొక్క ఆజ్ఞలను గైకొనవలెను మరియు మన సహోదరులను ప్రేమించవలెను (1 యోహాను 2:3,9). ఇది తేలికైన సరిపడు సమాధానముగా అనిపించుచున్నది. అయితే, కొన్ని ఆజ్ఞలను నిశితముగా పరిశీలించిన ఎలాగు మనము చేయుచున్నామో ఇంకను మనకు తెలియక తిరుగులాడు చుందుము. కొన్ని ఆజ్ఞలు గైకొనుట మిగిలిన ఆజ్ఞల కంటె సులువైనవనుట సహజమై యున్నది. ఈ క్రింద పేర్కొన్న ఆజ్ఞలు మనము చదువుగల, అర్థము చేసుకొనగల, విధేయత చూపగల మరియు మనము విధేయత చూపితిమని ఎరుగగల ఆజ్ఞలు. క్రైస్తవులు ఇప్పుడు కొన్ని ఆజ్ఞలకు విధేయత చూపారు మరియు కొన్ని ఆజ్ఞలను గైకొనుచున్నారు. "గైకొను" వైఖరి మన ప్రవర్తనలో వెల్లడియగును.

*నమ్మి బాప్తీస్మము పొందినవాడు రక్షించబడును.* మార్కు 16:16

*సంఘముగా కూడుటను మానకూడదు.* హెబ్రీ. 10:25

*ఆదివారమునాడు మేము రొట్టె విరచుటకు కూడికొనినప్పుడు.* అపొ. కార్య. 20:7

*నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తనయొద్ద కొంత సొమ్మునిలువ చేయవలెను.* 1 కొరింథీ. 16:2

*కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి.* మత్తయి 28:19

*ఈ క్రింద పేర్కొన్న ఆజ్ఞలు ప్రత్యేకమైన ఆజ్ఞలైయున్నవి.*

*ఇవి మన హృదయమును, మనస్సును నియంత్రించును :*

*చింతింపకుడి.* మత్తయి 6:31

*తీర్పుతీర్చకుడి.* మత్తయి 7:1

*పుచ్చుకొనుటకంటె ఇచ్చుట ధన్యము.* అపొ. కార్య. 20:35

*సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి.* రోమా 12:1

*కీడువలన జయింపబడక, మేలుచేత కీడుని జయించుము.* రోమా 12:21

*ఒకనినొకడు ప్రేమించు విషయములో తప్ప మరేమియు ఎవనికిని అచ్చి యుండవద్దు.* రోమా 13:8

*భార్యలు తమ భర్తలకు లోబడియుండవలెను.* ఎఫెసీ. 5:22

*భర్తలు తమ భార్యలను ప్రేమించవలెను.* ఎఫెసీ. 5:25

*పిల్లలు తమ తల్లిదండ్రులకు విధేయులై యుండవలెను.* ఎఫెసీ. 6:1

*సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి.* ఎఫెసీ. 4:31

మనము తిరిగి జన్మించుటకు విశ్వాసముచే స్పందించిన సువార్తకు మించిన ఆజ్ఞలను ఇవి కలిగియున్నవని మనము శీఘ్రమే గమనించగలము. ఆ ఆజ్ఞలు ఆరాధించుటకు పరిశు ద్ధులతో సమాజముగా కూడుట అను ఆజ్ఞకు మించిన వాటితో కూడియున్నది. అనగా మనము బైబిలు చదువుట మరియు అర్థము చేసుకొనుట చెయ్యలేమని కాదు. మనము చదువగలము అర్థము చేసుకొనగలము, అయితే మన అభ్యసన ప్రక్రియలోని ప్రతి స్థాయియందు మరల

అభ్యసించుట అవసరమై యున్నది. పైన పేర్కొన్న ఆజ్ఞలను జాగ్రత్తగా గమనింపుము అవి కేవలము యేసుక్రీస్తు భూమిపై నున్నప్పుడు బోధించిన మరియు వెల్లడిచేసిన విస్తృతమైన జీవ నియమము లలో కొన్ని మాత్రమే అయియున్నవని దయచేసి గమనింపుము. 1 యోహాను 1:1-3; యాకోబు 2:12 చూడుము).

తరువాతి గుంపు నందలి వ్యత్యాసము వారు ఈ లోకమును దృష్టించుటను మార్చుకొని దీర్ఘదృష్టిని కోరుకొనిరి, అది నిత్యజీవము కొరకై దృష్టించుటైయున్నది (ఎఫెసీ. 1:15-19). అవి మన హృదయములో మరియు మనస్సులలో ప్రతి దినమునకు సంబంధించిన భూసంబంధమైన సంగతులను గూర్చి లోతైన మార్పును కోరుచున్నవి (1 పేతురు 2:13-17). అవి జీవితములో విజయమును కొలచుట ఎట్లో మరల నేర్చుకొనుటతో కూడియున్నవి (2 కొరింథీ. 5:12). అవి శ్రమలచే క్రమశిక్షణతోకూడిన శిక్షణను కోరుచున్నవి (హెబ్రీ. 12:5-13). ఈ ఆజ్ఞలను స్వీకరించుట క్రైస్తవుడైన అతడు లేదా ఆమె యొక్క భౌతిక జీవితమును విడచి పెట్టుటను కోరుచున్నవి (ప్రకటన 12:11; 13:9,10).

ఇట్లు ఆత్మీయ వృద్ధి చెందు కార్యక్రమము మనయొక్క నిరంతర సహచరుడైన పరిశుద్ధాత్మన్ని క్రైస్తవులు అంగీకరించక పోయినట్లయిన ముందుకు కొనసాగదు (రోమా 8:12-16; 2 కొరింథీ. 13:14; 1 యోహాను 3:24). మన యొక్క రోజువారి పనులలో మన దైవికమైన సహచరుని యొక్క సహవాసము, దైవభక్తి యొక్క నిర్వచనము నందలి ఒక భాగమైయున్నది (1 తిమోతి 4:7,8). దైవభక్తి అను పదము "ఇసెబియ" అను గ్రీకు పదము నుండి వచ్చెను. తేలికైన పదజాలముల యందుదీని యొక్క అర్థము క్రైస్తవులు తండ్రియైన దేవుడు మరియు యేసు మన సామాజికమైన వ్యక్తిగతమైన వ్యవహారములలో ఉనికి కలిగి ఉన్నట్లుగా జీవింతురు మరియు ఆయన యొక్క ఉనికి యెరిగినవారమై యుండి, ఆయనకు సంతోషకరమైన వాటిని మనము చేయుదము (1 యోహాను 3:21-24). దైవభక్తి తరువాత పేర్కొన్న ఆజ్ఞలను గూర్చినదై యున్నది (1 తిమోతి 6:3-6).

కనుక క్రైస్తవులు దేవుని యొక్క ప్రతి ఆజ్ఞకు విధేయత చూపుటలో దేవుని ఉద్దేశము మరియు మానవాళి ఉద్దేశము ఒకదానికొకటి వ్యతిరేకముగా నున్నవి. ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఆత్మసంబంధమైన అభివృద్ధిలో మనయొక్క అభివృద్ధికి బహుమతి వుండును. - ఇది పరిశుద్ధపరచుటకు గల మరియొక పదమైయున్నది.మన పాఠము యొక్క అంశమునకు సంబంధించిన లేఖనములయందలి ఉపమానములలో వున్న రాజ్యమును గూర్చిన భావము పరిశుద్ధపరచుట యైయున్నది.

*ఆయన మరియొక ఉపమానము వారితో చెప్పెను - పరలోకరాజ్యము, ఒకడు తీసికొని తన పొలములో విత్తిన ఆవగింజను పోలియున్నది. అది విత్తనములన్నిటిలో చిన్నదే గాని పెరిగినప్పుడు కూరమొక్కలన్నింటిలో పెద్దదై ఆకాశపక్షులు వచ్చి దాని కొమ్మల యందు నివసించునంత చెట్టగును.*
*మత్తయి 13:31,32.*

ఇది మనలను బలపరచు భాగముకంటె యెక్కువైన వాటితో కూడియున్నది, ఇది మన శరీరమునందలి ప్రతి అవయవము పనిచేయుటతో కూడియున్నది. ఆవగింజ నుండి ఆవమొక్క యెదుగుటను మనము అంగీకరించవలసినది. అది యేమై యున్నదనగా, దేవుని వాక్యమునందు వ్రాయబడిన ఆజ్ఞలన్నిటికి లోబడుటకు సిద్ధముగా నుండవలెను. మనయొక్క సమస్త చిత్తము దేవునియొక్క చిత్తమునకు, అనగా ఆయన తన ఆజ్ఞలలో దానిని వెల్లడిపరచినట్టుగా, అంగీకరించుటకు సిద్ధముగా నుండవలెను.

*ఆయన మరియొక ఉపమానము వారితో చెప్పెను - పరలోకరాజ్యము, ఒక స్త్రీ తీసికొని పిండి అంతయు పులిసి పొంగువరకు మూడు కుంచముల పిండిలో దాచిపెట్టిన పుల్లని పిండిని పోలియున్నది.* *మత్తయి 13:33.*

దేవుని రాజ్యము మూడు కుంచముల పిండిలో దాచిపెట్టిన పుల్లని పిండిని పోలియున్నది. పులిసినపిండి, పాత్రలో వుంచిన పిండినంతటి యొక్క స్థితిని ప్రభావితము చేయును. దేవుని రాజ్యము ఒక క్రైస్తవుని జీవితమును, మనయొక్క పూర్తి "వ్యక్తిత్వము"ను యేసుయొక్క వ్యక్తిత్వమునకు మార్పు చేయబడేంత వరకు ప్రభావితము చేయవలెను. ఇది ప్రతిష్టించబడుటలో (ప్రత్యేకపరచుటలో) వున్న లక్ష్యమై యున్నది (2 థెస్స. 2:13,14). మనము చనిపోయేంతవరకు లేదా క్రీస్తు మరల వచ్చేంతవరకు ఈ లక్ష్యమును వృద్ధిచేసుకొనుచూ నుండవలెను (2 కొరింథీ. 3:18; 1 పేతురు 5:10).

ఇది ఎట్లు మనకు సంభవించునట్లు చేయగలము? కొన్ని సందర్భములలో, అవి మన స్వచిత్తముతో తీవ్రముగా విభేదించునప్పుడు ఎట్లు ఈ దేవుని ఆజ్ఞలన్నిటికి మనము విధేయత చూపగలము? మనము దేవుని రాజ్యమును అర్థము చేసుకొన వలెను. యేసుచెప్పిన ఉపమానములు స్పష్టముగా ఇటువంటి అనేక ఆలోచనలను నిర్వచించును. అవి అన్నియు దేవుని యొద్దనుండి వచ్చు ఆశీర్వాదములతో, యేసు క్రీస్తు యొక్క జీవితముతో, మానవుని చిత్తముతో, ఆత్మీయ వృద్ధితో మరియు దేవుని కొరకైన ఫలముతో కూడియున్నవి. ఒక దేశ సంస్కృతికి సంబంధించిన చట్టములను గూర్చి మనము ఆలోచించు రీతిగనే దేవుని రాజ్యముయొక్క జీవితమునకు సంబంధించిన ఒక భావనను మనము అర్థము చేసుకొనవలయును. దేవుని పట్టణము యొక్క నివాసులు దేవుడు నిర్మాణకు డైయున్న సంస్కృతి యందు నివసింతురు. ఆ సమాజ సంస్కృతి యొక్క ఆజ్ఞలు నిత్యజీవపు నాణ్యతగలవై యున్నవి, హెబ్రీ 11:10; యోహాను

17:3; ప్రకటన 21:22,23 చూడుము. అదే విధముగా, మనము క్రిందటి పాఠముల నుండి నేర్చుకొనిన విలువగల మరియు ఉన్నతమైన నాణ్యతగల జీవితమును గూర్చి మనము అర్థము చేసుకొనవలసిన అవసరతయున్నది. అప్పుడు మాత్రమే మనము దేవుని రాజ్యము యొక్క జీవితమునందు విశ్వాసముంచగలము. మన విశ్వాసము మన జీవితమునందు చురుకుగా, బలముగా పనిచేయునదైనప్పుడు మనము దేవుని యొక్క ఆజ్ఞలన్నింటిని అంగీకరించగలము. దేవుని రాజ్యము యొక్క నాణ్యమైన జీవితమును గూర్చి మనము విని మరియు నిత్యముండు సంస్కృతిగా దానిని మనము అర్థము చేసికొనిన తరువాత, అది యుక్తమైనదని మనము విశ్వసించ వలెను. అప్పుడు మాత్రమే మన విశ్వాసమును గూర్చి మాట్లాడుట ప్రారంభింతుము.

ఇతర పరిస్థితుల క్రింద అతడు లేదా ఆమె అంగీకరించలేని దేవుని ఆజ్ఞలను ఎట్లు ఒక క్రైస్తవుడు అంగీకరించగలడో చూపించుట కొరకు ముందు చెప్పబోవు భావములను క్లుప్తీకరించుదము. ఉదాహరణకు, లేఖనము ఈలాగు ఆజ్ఞాపించు చున్నది, మనము "ప్రేమించు విషయంలో తప్ప మరి యే విషయంలో ఇతరులకు అచ్చియుండవద్దు" ఒకవేళ ఈ ఆజ్ఞను గూర్చి మనకు తెలియదు, కాని ఈ మధ్యనే దానిని కనుగొంటిమి. మరల, మన హృదయములలో అంత ఎక్కువ ప్రేమను మనము కలిగియుండలేదని అనుకొందము. మనలో ప్రతి ఒక్కరిని ప్రేమించ వలెనని ఒక్కసారిగా మనలను మనము ఆజ్ఞాపించుకోలేమని మనమెరుగుదుము. దేవుని యొక్క చిత్తమును మనము చదివి అర్థము చేసుకొన గలము. అయితే, మనము ఎంత తీవ్రముగా ప్రయత్నించి నప్పటికిని తక్షణమే అందరిని ప్రేమించలేము. అయితే, దేవుడు ప్రయత్నించు అని చెప్పలేదు. కాని ఆయన ప్రేమించుము అని చెప్పెను.

సమస్య స్పష్టమైయున్నది. కొన్ని ఆజ్ఞలను చదువుదుము మరియు అర్థము చేసుకొందుము కాని వాటికి వెనువెంటనే విధేయత చూపలేము. అయిన ప్పటికి మనము వాటిని అంగీకరింతుము. మనము తిరస్కరించరాదు. ఫలితముగా మనము ఆయన ఆజ్ఞలను అంగీకరించునట్లుగా దేవుడు తన రాజ్యమునందు పరిస్థితులను అమర్చవలసియుండెను. మనము రెండవ పాఠమునందు చర్చించిన కొన్ని ప్రత్యేకమైన ఆశీర్వాదములను దేవుడు మనకు ఇచ్చెను. "పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను" (ఎఫెసీ. 1:3) అనగాయేమిటో క్రైస్తవులు అర్థము చేసుకొనినప్పుడు మన మానసికమైన మరియు ఆత్మీయ మైన వాతావరణము మెరుగుపడును (2 కొరింథీ. 3:18). మన విశ్వాసము లోతుగా పోవుచున్న కొలది మన ఆత్మీయమైన వాతావరణము మెరుగుపడును మరియు మనము దేవుని యొక్క ఆజ్ఞలతో కొనసాగగలము. ఇది వృద్ధి చక్రము. మనము ఎన్ని ఎక్కువ ఆజ్ఞలను అర్థము చేసుకొని, వాటియందు విశ్వాసముంతుమో, అంత ఎక్కువగా వాతావరణము మెరుగుపడును మరియు అంత ఎక్కువగా దేవుని యొక్క చిత్తమునకు మన చిత్తమును లోపరచగలుగుదుము. అది యేమిటనగా, మనము వినగలుగుదుము, అర్థము చేసుకొందుము మరియు మరింత ఎక్కువగా దేవుని యొక్క ఆజ్ఞలకు విధేయులమగుదుము. విశ్వాసమూలముగా నీతిమంతులుగా తీర్చబడుదుమనుబోధ మన స్థితిలో మార్పునుకోరు ఆజ్ఞలకు విధేయత చూపునట్లు విశ్వాసులైన క్రైస్తవులను చేయును.

మనము ఎన్ని ఎక్కువ దేవుని ఆజ్ఞలకు విధేయత చూపగలిగితే అంత ఎక్కువ మార్పును మన జీవితములలో ఆనందించగలము. మనము ఆత్మీయముగా "ఆవగింజ విత్తనము నుండి ఆవచెట్టు"గా ఎదుగగలము. మనము పూర్తిగా పులియ జేయబడుదుము. మనము పరిశు ద్ధులతో సంఘముగా కూడుట మాత్రమే కాదు, మనము భావోద్రేకములను అధిగమించగలము మరియు ఇతరుల ఉద్దేశములను తీర్పుతీర్చగలము. మనకు మనము ఇచ్చువానిగా నుండుటలోని ఆనందమును కనుగొనగలము. మన నిత్యత్వపు ఋణమగు ప్రతివానిని ప్రేమించుటను అంగీకరించు టచే మంచితో చెడును మనము జయించగలవు. భర్తలు తమ భార్యలను ప్రేమింతురు మరియు భార్యలు తమ భర్తలకు ఆనందముతో తమ్మునుతాము లోబరచుకొందురు. దేవుని రాజ్యము నందలి తల్లిదండ్రులచే పెంచబడు పిల్లలు సంతోషముగా మరియు వెనువెంటనే వారికి లోబడుదురు.

యేసు మనరాజుగానున్న దేవుని రాజ్యము యొక్క ఆశీర్వాదములు అత్యంత ఆరోగ్యవంతమైన వాతావరణమును తయారుచేయును, అది మనము అంతిమముగా దేవుని యొక్క ఆజ్ఞను అంగీకరించునట్లు చేయును. "మీ పరలోకపు తండ్రి పరి పూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు" (మత్తయి 5:48).

ఆత్మీయ అభివృద్ధి దేవుని యొక్క ఆజ్ఞలచే మనలను మనము పులియ బెట్టు కొనుటతో కూడియున్నది. ఫలితముగా, బైబిలు గ్రంథము నుండి లేఖనములు తీసి చెప్పుటకు ముందు దేవుని రాజ్యమును గూర్చిన భావములన్నియు మనపట్ల పనిచేయు చున్నట్లు మనము కలిగియుండ వలెను. ఆకాశపక్షులు వచ్చి, దాని కొమ్మలతో గూళ్ళు కట్టుకొను బహుశక్తి గల వృక్షముగా క్రైస్తవులు రూపొందుదురు. మనము ఈ లోకమునకు దేవుని యొక్క ఉప్పు మరియు వెలుగైయున్నాము మరియు మనము ఇతరులను ఉప్పుగా, వెలుగుగా నుండునట్లు పురికొల్పవలెను.

సాధారణముగా, ఈ లోకమునందలి ప్రజలు ఇటువంటి నాణ్యమైన జీవితము యుక్తమైనదిగా ఆలోచించరని చెప్పగలము. మనముందు పాఠము నందలి ఉపమానములలో ఒక వ్యక్తి నాణ్యమైన "నిత్యజీవము" కొరకు వెదకుచుండెను మరియు ఇంకొక వ్యక్తి వేరొకవిధముగా దానిని కనుగొనెను. దేవుని పట్టణము నందలి సంస్కృతిని గూర్చి కొద్దిగా చూచుట కొరకు ప్రకటన 21:1-8 చదువుము. ఈ వ్యక్తులు దేవుని రాజ్యము నందలి నాణ్యమైన జీవితము యోగ్యమైనదని నమ్మియుండకపోతే

వారు దానిని గూర్చి తెలసికొనినప్పుడు దానిని గుర్తించి యుండకపోయెడివారు. అందు చేతనే సువార్త ప్రకటించుటలోని ప్రయాస అనేకమందిని చేరుటలో విఫలమవు చున్నది. జనులు మొదటినేల అయినప్పుడు, వారు పరలోకము వంటి ప్రదేశమును గూర్చి మాట్లాడుట, హాస్యముగా నున్నదని భావింతురు లేదా అత్యాశతో కూడిన దానిగా నాలోచింతురు. దురదృష్టవశాత్తు, సంఘము మరియు సువార్తికులు దేవుని "పరిశుద్ధ పట్టణము"నందలి నాణ్యతగల జీవితము యోగ్యమైనదని పూర్తిగా అంగీకరిం చకపోయినట్లయితే, అప్పుడు మనము ప్రకటించు సువార్త ఒక హాస్యముగా అని పించును. ఇటువంటి సందర్భములలో విశ్వాసమును కట్టుకొను పతనము కొరకై మనము మరల నల్లబల్లనొద్దకు వెళ్లి నేర్చుకొనవలసిన అవసరమున్నది. క్రైస్తవులు ఎట్లు దేవునిరాజ్యము యొక్క జీవితములోనికి సరిపడుదురో అర్థము చేసుకొనుటకు యేసుచెప్పిన ఉపమానములను వినుటకు మొదలుపెట్టవలెను. (ఎఫెసీ. 2:19-22).

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. మన జీవితములలో పరలోక సంబంధమైన శక్తులను అనుభవించుచున్నట్లయితే, మనకు యేమి లభించును?
2. అపొస్తలుడైన యోహాను చెప్పిన దానిని బట్టి, ఎంతగా మనము ఆత్మీయముగా వృద్ధిచెందుచున్నామో ఎట్లు తెలసికొనగలము?
3. ఎందుకు యోహాను చెప్పిన జవాబు మనలో కొందరిని మనము ఆత్మీయముగా ఎక్కడ నిలచుచున్నామని ప్రశ్నించుచున్నది?
4. ఎందుకు కొన్ని ఆజ్ఞలు మిగిలిన ఆజ్ఞలకంటే లోబడుటకు సులువైనవి?
5. మన అంశమునందు పేర్కొన్న ఉపమానములయందలి భావమును పట్టుకొను ఒక పదమును పేర్కొనుము?
6. ఈ కాలమందున్న క్రైస్తవుల కొరకైన దేవునిరాజ్యము యొక్క పూర్తి భావమునందు ఒక భాగమైయున్న ఈ పాఠము యొక్క ఉపోద్ఘాతము నుండి మూడు భావములను పేర్కొనుము?
7. క్రైస్తవులు దేవుని యొక్క ఆజ్ఞలన్నిటిని అంగీకరించగలుగుటకై దేవుడు యేర్పాటుచేసిన కృపాబోధను తెలియ జేయుము?
8. ఒక క్రైస్తవుడు "ప్రేమించు విషయంలో తప్ప మరి దేనివిషయములోను అచ్చియుండవద్దు" మరియు దోషము, భయము లేకుండ వుండుము లాంటి ఆజ్ఞను ఎట్లు వినగలడో వివరింపుము?
9. దేవుని ఆజ్ఞలను అంగీకరించి, వృద్ధిచెందుచున్న వ్యక్తికొరకైన బహుమతి యేమైయున్నది?
10. పాఠ్యాంశమునందలి రెండు ఉపమానములను వివరింపుము?
11. ఒక దేశము యొక్క సంస్కృతికి మరియు దేవుని పట్టణమునందలి నిత్య జీవమునకు మధ్యగల ఒక సారూప్యతను వివరింపుము?
12. ప్రపంచమును సువార్తతో నింపుట అను పదము ఎట్లు సాధ్యమైనదై యున్నది?